విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 16, అక్టోబరు -2024 4 పేజీలు

జనావాసాల మధ్య మద్యం షాపులొద్దు :డాక్టర్ వేణుగోపాల్

విశాలాంధ్ర-ఉదయగిరి : జన ఆవాసాల మధ్య మద్యం షాపులు వద్దు అని ఉదయగిరి జిల్లా ఉద్యమ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణంలోని అన్నపూర్ణ నగర్ లో నూతన మద్యం షాపు ఏర్పాటు పై ఆ ప్రాంతవాసులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ నగర్ కు చెందిన 30 కుటుంబాల సభ్యులు స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినారు. అనంతరం ప్రొవిషన్ ఎక్సైజ్ సిఐ తన్నీరు లక్ష్మణ్ స్వామి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జన ఆవాసాల మధ్య మద్యం షాపులతో స్థానిక మహిళలు విద్యార్థిని విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతారని వాపోయారు. పంచాయతీ బస్టాండుకు పాఠశాలలకు రాకపోకలు సాగించాలంటే ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగించవలసి వస్తుందన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో మద్యం షాపులు ఏర్పాటుపై అనేక అసౌకర్యాల ఎదుర్కొని అనేకసార్లు ఆందోళన ఫిర్యాదులు చేసామని తెలిపారు. స్పందించిన ప్రొఫెషన్ ఎక్సైజ్ సీఐ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రమేష్ స్థానికులు వీరారెడ్డి వెంగళరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో స్థంభించిన జనజీవనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతోనెల్లూరు జిల్లాలో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకునగరంలోని లోతట్టు ప్రాంతాలుజలమయమయ్యాయి.అలాగేకావలినియోజకవర్గంలోకావలి,బోగోలు,దగదర్తి,అల్లూరు మండలాల్లో ఉదయగిరి నియోజక వర్గంలో జలదంకి, కొండాపురం,వింజమూరు మండలాలలో కందుకూరు నియోజకవర్గంలో ఉలవపాడు గుడ్లూరు,కందుకూరు మండలాలలో కోవూరు నియోజకవర్గంలో విడవలూరు కొడవలూరు బుచ్చిరెడ్డిపాలెం కోవూరు ఇందుకూరుపేట ప్రాంతాలలో, సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు వెంకటాచలం పొదలకూరు మనుబోలు నెల్లూరు, నెల్లూరు రూరల్నియోజకవర్గం లలోఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి.ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తంచేశారు.

మర్రిపాడులో మన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.పెన్నా నదిలోకి ఎవరూ వెళ్లొద్దని సూచించారు. జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలోని మండలాలలో మత్స్యకారులు సముద్రపు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తుపాను ప్రభావంతో మరో మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్కార్యాలయంలో కంట్రోల్ రూమ్ఏర్పాటుచేయడంతో పాటు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.తీరప్రాంతం,పెన్నాతీరం,సోమశిలజలాశయంప్రాంతాల్లోప్రత్యేకబృందాలను ఏర్పాటుచేశారు.వాతావరణ శాఖసమాచారంమేరకు నెల్లూరుకు 750 కిలోమీటర్ల దూరంలోఅల్పపీడనంమరింత బలపడి తుఫాన్ గామారెందుకు అవకాశంఉందని తెలియజేయడంతోఅధికారులుమరింత అప్రమత్తమై తీర ప్రాంతాలలో ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసి వారికి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన మేరకు ఆహారాన్ని కూడా అందించేందుకుసిద్ధంగాఉండాలని అధికారులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలుజారీ చేయడంజరిగింది. జిల్లాలో పడుతున్న వర్షాలు ప్రభావం పై ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో జరిగిన సమావేశంలో నెల్లూరు జిల్లా కూడా అవసరమైన మేరకు నిధులు కూడా విడుదల చేయడం జరిగిందని జిల్లా అధికారులు తెలిపారు జిల్లా మంత్రులు ఆనంరాం నారాయణరెడ్డి పొంగూరు నారాయణలుకూడాఅధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం కానీఆస్తి నష్టంకానీజరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకుఇప్పటికేఆదేశాలుజారీచేసి ఉన్నారు. నెల్లూరు నగరంలో గాంధీ బొమ్మ, సండే మార్కెట్, సంతపేట,కెవీఆర్ పెట్రోల్ బంక్, కొండాయాపాళెం గేట్, పొదలకూరురోడ్డు ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై ప్రవహించింది. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అలాగే నెల్లూరు నగరంలో ఆత్మకూరు బస్టాండు విజయ్ మహల్ గేటు వి ఆర్ కాలేజీ మొగుడు లేఔట్లో వద్దగల అండర్ బ్రిడ్జిలు పూర్తిగా జలమయం కావడంతో ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు పలు ప్రాంతాలలో వైర్లకు తగులుతున్న చెట్లను కొమ్మలను కొట్టివేయడం జరిగింది అదేవిధంగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని పలు కాలువలలో వానలో సైతం కార్పొరేషన్ కు చెందిన సానిటరీ సిబ్బంది సిల్ట్ తొలగించడంతో నీరు ఎక్కడ ఆగకుండా ఉండేందుకు కార్పొరేషన్ యుద్ధపాతి ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నది.

పెన్నా బ్రిడ్జి క్రింద పడిన గండిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

జిల్లాలోభారీ వర్షాలుకురుస్తున్న నేపథ్యంలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్కుతెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రజలకు తెలియజేశారు.భారీ వర్షాలుకురుస్తున్న ముందస్తు జాగ్రత్తలపైమంగళవారం

పెన్నా బ్రిడ్జి క్రింద పడిన గండిని కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణ కాంత్ తోకలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరో 72 గంటల పాటు అధికారులు, ప్రజలుఅప్రమత్తంగాఉండాలని ఆయనఅన్నారు. జిల్లాలో ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించి9మండలాలకు చెందిన42 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామనిఆయన అన్నారు.మత్స్యకారులు చేపలవేటనిషేధించామని ఆయన చెప్పారు. పెన్నానది పాత బ్రిడ్జి క్రింద చేపట్టిన మరమత్తులను ఆయనపరిశీలించారు.ఈసందర్భంగా పెన్నా నది ప్రాంతంలో ఉన్న నివాసస్థులతో మాట్లాడి వారిసమస్యలుఅడిగి తెలుసుకున్నారు.ఈసమావేశంలో పాల్గొన్న ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఆయన తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ కూడా భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తు న్నందున వాగులు, వంకల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. సోమశిల జలాశయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. భారీవర్షాలనుఎదుర్కోవడానికి రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం నెల్లూరు చెరువు అలుగును కలెక్టర్, ఎస్.పి పరిశీలించారు.

గిరిజనులు అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున తిప్ప మీద గిరిజనులు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు గిరిజనులను కోరారు. మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు తుఫాను కారణంగా గుడిసెల్లో నివాసం ఉన్న చల్లా యానాదుల యొక్క స్థితిగతులను తెలుసుకోవడం జరిగింది .ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అడిగి తెలుసుకుని వాళ్ళకి ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరించడమే మా లక్ష్యం .సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతోసర్వేపల్లి నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పేద గిరిజనులకి కనీసం ఆధార్ కార్డులు గాని, రేషన్ కార్డులు గాని, ఓటర్ కార్డులు,గాని ఇళ్ల స్థలాలు గాని వైసిపి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.సొంత ఇంటి కలనెరవేర్చడం గానీ ఏది కూడా చేసినటువంటి పరిస్థితులు కనిపించడం లేదన్నారు. ప్రస్తుతం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డినోరేసుకొని ప్రజానాయకుడైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మీడియా సమావేశాలు పెట్టి విమర్శించడం తగదన్నారు.మీ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎంతమంది పేదలకు ఇల్లు కట్టించావు,తుఫాను సమయాల్లో ఎంతమందిని ఆదుకున్నావో ఒకసారి చెప్పు అంతేగాని ఊరికే మీడియా సమావేశాలు పెట్టి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించడం తగదన్నారు . అటువంటి అప్పుడు ఎందుకు మీరు మీడియా సమావేశాలు పెట్టి ప్రజలకు సహకారం అందించే సోమిరెడ్డిని విమర్శించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, స్థానికులు మండల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వరద ముప్పును ఎదుర్కొనేందుకు పోలీసు యంత్రాంగం సన్నద్ధం- యస్పి కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్ద ముందు జాగ్రత్త చర్యలలోభాగంగా బారికేడ్లు ఏర్పాట్లుఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఇతరశాఖల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపుచర్యలలో నిమగ్నమైన ఉన్న నెల్లూరు పోలీస్ సిబ్బంది. దక్షిణబంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి తీవ్ర వాయుగుండంగా అది బలపడి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా,జిల్లాకు భారీవర్షసూచనహెచ్చరికలకుఅనుగుణంగా జిల్లాపోలీసు అధికారులుగుర్తించినముంపుప్రభావితప్రాంతాలు,సెన్సిటీవ్ప్రాంతాలలోమరింత సంసిద్దంగా ఉండాలని జిల్లా పోలీసు యంత్రాంగానికి ఎప్పటికప్పుడు ఎస్పీ అప్రమత్తం చేశారు.పెన్నాపరివాహక తీరంజిల్లాలోని ప్రధాన చెరువుల యొక్క పొర్లు కట్టలకు గండ్లు పడకుండా తీసుకొనే ముందస్తు చర్యలు పాతపెన్నా బ్రిడ్జివద్ద క్రుంగుతున్న గండిని ముందుగానే గుర్తించిన ట్రాఫిక్ పోలీసు చర్యలు పరిస్థితులకు అనుగుణంగా ఇరిగేషన్ఆర్అండ్ బి శాఖల వారితో కలిసి సమన్వయంతో పనిచేస్తున్న నెల్లూరు పోలీసు సిబ్బందిని అభినందిస్తూ మరింత అప్రమత్తతో ఉండాలని సూచనలు చేశారు. జిల్లావిపత్తు నిర్వహణ ప్రణాళికను అనుసరించి కంటింజెంట్ ప్లాన్ చెక్ లిస్టులు తయారు చేసు కోవాలని మండల కేంద్రాలలో ప్రత్యమ్న్యాయ విద్యుత్, టెలికమ్యునికేషన్ రేడియో కనక్టివిటీలకు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా పోలీసు సాయిధ బలగాల స్టోర్ కమ్యునికేషన్ విభాగాల అధికారులకు అత్యవసర విపత్తు నిర్వహణ సామాగ్రి అనగా లైఫ్ జాకెట్స్, డ్రాగెన్ లైట్లు, ఉడ్ కట్టర్ లు, రోప్ లు, ఎమర్జెన్సీ ఇలుమనేషన్ లైట్లు సిద్ధం చేసుకొని, అదేవిధంగా రిస్క్యూ టీంలను సన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించియస్పి మాట్లాడుతూ వారికి కావాల్సిన అత్యవసర మందులు, నిత్యవసర

నిల్వ ఉండే పాల పేకెట్స్(టెట్రా మిల్క్) అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో ప్రస్తుతం ఉన్న ఉపరితల ఆవర్తనంఅల్పపీడనంగా మారి వాయుగుండంగా రూపాంతరం చెందే అవకాశం ఉన్నందున తీరప్రాంతమండలాలలో విధులలోఉన్న పోలీసు అధికారులు తీర ప్రాంత లోతట్టు గ్రామాలు సందర్శించి,ప్రజలనుఅప్రమత్తంచేసి, రాబోయేపరిస్థితులను బట్టిప్రాణ,ఆస్థి, మూగజీవాలను కాపాడుకునేందుకు వారిని తుఫాన్ షెల్టర్స్,సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలుమరింత వేగవంతంచేయాలనిఆదేశించారు. అందులో భాగంగా ఉలవపాడుపరిధిలోని లోతట్టు ప్రాంతాలలోఉన్న350కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులను జోరు వర్షంలో కూడా ట్రాఫిక్ విధులునిర్వహించిన కానిస్టేబుల్జి. అనిల్నుయస్పి అభినందించారు.24×7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు.సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ 112 లేదా పోలీసుకంట్రోల్ రూమ్వాట్సాప్ నంబర్ 9392903413కు కలెక్టరేట్లో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ వాట్స్ యాప్ నంబర్ 9440796370 నకు సమాచారం తెలపాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

విశాలాంధ్ర -కావాలి : కావలి పురపాలక సంఘ పరిధిలో గత 2 రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలైనటువంటి ముసునూరు వద్ద గల మర్రిచెట్టు సంఘం మరియు మందాటి చెరువు వద్ద నివశిస్తున్నవుంటి ప్రజలను మర్రిచెట్టు సంఘం వద్ద ఉన్న జెట్. పి. హైస్కూలు, రామమూర్తి పేట మున్సిపల్ స్కూలు నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అదే విధముగా వైకుంతపురం వద్ద గల కావలి చెరువు వద్ద ఉన్న శివరామ సుబ్బయ్య కాలనీ వద్ద ప్రజలను వైకుంతపురం ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అదే విధముగా పై తెలిపినటువంటి రెండు ప్రాంతాలలో కావలి పురపాలక సంఘ కమీషనరు వారి సిబ్బందితో లోతట్లు ప్రాంతాలుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంధ్రాలకు తరలించారు. అదే విధముగా పునరావాస కేంధ్రాల వద్ద ప్రధమ చికిత్స ఏర్పాటు చేయడం, వారికి అవసరమైనటువంటి ఆహారం త్రాగునీరు అందించారు.

లోతట్టుప్రాంత ప్రజలను అప్రమత్తంచేసిన అధికారులు

విశాలాంధ్ర-బిట్రగుంట: రాష్ట్ర విపత్తులనిర్వహణసంస్థ హెచ్చరికలతో జిల్లాకలెక్టర్ ఆనంద్ ఆదేశాలమేరకు బోగోలు మండలంలోని అధికారులు మంగళవారం లోతట్టుప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని చెన్నారాయుని పాలెం, జువ్వలదిన్నె, సిద్ధవరం వెంకటేశ్వరపాలెం గ్రామాలలోని గిరిజననివాసప్రాంతాలను తాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబు పరిశీలించి తుఫానుముందస్తు జాగ్రత్తలపై స్థానికఅధికారులకు సూచనలుఇచ్చాడు. కావలి రూరల్ సిఐపాపారావు బిట్రగుంట ఎస్సై బోజ్యానాయక్, అల్లూరు ఎస్సై కిషోర్ బాబులతో కలిసి ముంగమూరు, ఏనుగులబావి, గ్రామాలకుఅనుసంధానంగాఉన్న కల్వర్టులను పరిశీలించడంతోపాటు జువ్వలదిన్నె, తాటిచెట్లపాలెం ఇసుకపల్లి గ్రామాలలోని మత్స్యకారులకు తుఫాను తీవ్రత తగ్గేంతవరకు చేపలవేటకు వెళ్ళవద్దని హెచ్చరికలుజారీ చేశారు. తుఫానుసమయంలో పాటించవలసినజాగ్రత్తలపై మత్స్యకారులకుఅవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీల పరిధిలోనిఅధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులుఉన్నారు.

పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి :కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : భారీ వర్షాలు తుఫాన్ నేపథ్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ తెలిపారు. నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులతో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్తు ఫ్యాన్లు వంటి సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు నగరవ్యాప్తంగా డ్రైన్లు పూడిక తీత, వర్షపు నీరు ప్రవహించేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మొరుగునీటి కాలువలపై నిర్మించిన రాంపులు ఇతర నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వీధి జంతువులను గుర్తించి వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించే బాధ్యత వెటర్నరీ వైద్యుడు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకొని చెట్ల కొమ్మలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్‌ను ఆదేశించారు.

మత్స్యకారులకు ఎలాంటి నష్టం లేదు..మత్స్య శాఖ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ నాయక్

విశాలాంధ్ర-కావలి రూరల్: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేప థ్యంలో ముందస్తు చర్యగా మత్స్యకారులను వేటకు వెళ్లనియకుండా ఆర్డీవో వంశీకృష్ణ అన్ని శాఖలను అప్రమత్తం చేయడంతో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తం అవ్వడంతో . ఈ సైక్లోన్ విపత్తు వల్ల మత్స్యకారులకు ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగలేదని కావలి మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ముందస్తుగా మత్స్యకారులకు చెందిన పడవలను ఓడ్డుకు చేర్చడం జరిగిందని, వారికి ఎప్పటికప్పుడు ప్రమాదపు హెచ్చరికలు ఇస్తూ వారిని అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మత్స్యకారులకు వేట విరామ భృతి కింద 20000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు వేట విరామ భృతి కింద కేవలం 10000 రూపాయలు మాత్రమే లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14 జూలై వరకు సుమారు 60 రోజులు పాటు వేట విరామ సమయంగా భావించి మత్స్యకారులకు వేట నిలుపుదల చేస్తారు. ఆ సమయం చాపలు గుడ్లు పెట్టి ఉత్పత్తి అయ్యే దశ కాబట్టి మత్స్యకారులకు వేట విరమం ప్రకటిస్తామని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

లోతట్టు ప్రాంత ప్రజలకు భోజనాలు అందజేసిన కమిషనర్ అనూష

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో భోజన సదుపాయం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకందుకూరు పట్టణంలో తుఫాను నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.ముఖ్యంగా గడ్డం వారి కష్టాలు 1,2 వార్డ్ లోని యానాది కాలనీ, పుట్ట ప్రాంతాలో ఇళ్లల్లోకి నీరు చేరాయి. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఆ ప్రాంతంలోని సుమారు 200 మందికి తన సొంత నిధులతో భోజన సదుపాయం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పుట్ట ఏరియా, యానాది సంఘం ప్రజలు వారు శాసనసభ్యులు నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉన్నం వీరస్వామి గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, వడ్డెల్ల రవిచంద్ర ఇతర నాయకులు పాల్గొన్నారు.

సైక్లోన్ ప్రభావంతో రైతన్నల కళ్ళల్లో ఆనందం..!
నారుమల్లు పోయడానికి సిద్ధమవుతున్న రైతాంగం

విశాలాంధ్ర-కావలి రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నెల్లూరు జిల్లాకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో కావలి ప్రాంత రైతంగం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అనుకున్నట్టుగానే సైక్లోన్ ప్రభావం వల్ల సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షాలకు కావలి ప్రాంత రైతాంగానికి ఆశల చిగురించాయి. గత రెండు మూడు సంవత్సరాల నుంచి వర్షాలు లేక రైతులు పంటలను సాగు చేయక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. సోమవారం కురిసిన వర్షానికి చెరువుల్లో నీరు రాకపోయినా కొంతమేర పొలాలు నిండా వర్షపు నీరు చేరింది. ఇంకా తుఫాను ప్రభావం 17వ తేదీ దాకా ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తుండడంతో రైతన్నలకు ఆశల చిగురుస్తున్నాయి. తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షం కురిస్తే చెరువుల్లో నీరు చేరుతుందని గంపెడు ఆశలతో కావలిప్రాంత రైతంగం ఎదురుచూస్తుంది. ఈసారైనా వర్షాలు కురుస్తాయా లేదా అని ఎదురుచూసిన రైతులకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో కావలి ప్రాంత రైతంగం కళ్ళల్లో ఆనందం కనపడింది. భారీ వర్షాలు కురిసి చెరువుల్లో బావుల్లో నీరు చెరితే రైతులు ఏరువాక సాగించాలని ఎదురుచూస్తున్నారు. భూగర్భ జలాలు అడుగడటంతో కురిసిన వర్షం భూమిపైకి చేరలేదు. భూమి చల్లబడి ఓ మోస్తరు వర్షపునీరు పొలాల్లో చేరింది. మిగతా రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే చెరువుల్లో నీరు చేరుతుంది. అప్పుడు వ్యవసాయం చేయడానికి రైతులు ముందుకు వస్తారు. ప్రస్తుతం కురిసిన వర్షానికి చెరువులు నిండకపోయినా వరి నారు మల్లు వేసుకోడానికి కొంత మేర వెలుసుబాటు రైతులకు కలిగింది. కావలి మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు ఇంతవరకు వ్యవసాయానికి సిద్ధం కాలేదు. కావలి ప్రాంతంలో అక్టోబరు నవంబరు మాసంలో వర్షాలు కురుస్తాయని కొద్దిపాటి ఆశలతో జీవిస్తున్న రైతులకు ఈ సైక్లోన్ ప్రభావం కొంత ఆశలు రేపింది. నారు ముళ్ళు వేసుకోవడానికి రైతులలో కొంత ఆశలు సజీవంగా నిలిచాయి. గత మూడు సంవత్సరాల నుంచి కావాలి ప్రాంతంలో సరైన వర్షాలు లేక రైతులు వాణిజ్య పంటలు తీసుకోవలసిన పరిస్థితి వచ్చింది. బావులు ఉన్న రైతంగం కొంతమేర వరకు వరి పైర్లు వేసుకున్నారు. అప్పులు చేసి ఆరుగాలం కష్టపడిన రైతులకు చివరకు నిరాశే మిగిలింది. సస్యరస్య సస్యరక్షణ చర్యలు చేపట్టిన చీడపీడలను నివారణకు అధిక ధరలకు మందులు కొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. చెమటోడ్చి పండించిన చేతికి వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతంగం కష్టాల ఊబిలో కూరుకుపోయారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు సైతం కట్టలేక రైతంగం కుదేలు అయ్యారు. కొంతమంది రైతాంగం ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. ఇలాంటి తరుణంలో ఈ ఏడాదైన వర్షాల గురించి పంటలు పండుతాయి అని ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతాంగానికి ఈ సైక్లోన్ ప్రభావం వలన కురిసిన కొద్దిపాటి వర్షానికే ఆశలు చిగురించాయి. ఈ సంవత్సరమైనా పంటల పండితే తెచ్చిన అప్పులు తీర్చుకొని బయటపడాలని కావలి ప్రాంత రైతంగం ఎన్నో ఆశలతో ఎదురుచూసింది. కొద్దిపాటి వర్షానికి చెలల్లో నీరు చేరడంతో నారుమల్లు వేసుకోవచ్చని రైతంగం భావిస్తున్నారు. 17వ తేదీ వరకు కురిసే వర్షాలను బట్టి రైతులు నారు మళ్ళు వేసుకోవాలో లేదో అన్న సందిగ్ధంలో రైతాంగం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

గ్రామాలు అప్రమత్తం

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాగల 24 గంటల్లో తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండవచ్చు అన్న జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తీర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్టు తహసిల్దార్ బాల కృష్ణారెడ్డి, ఎంపీడీవో నాగమణి తెలిపారు. మంగళవారం తీరప్రాంత గ్రామాలైన పైన పురం, నేలటూరు, కృష్ణపట్నం, దొరువుల పాలెం పంచాయతీలలోని తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఏ క్షణంలో అయినా అవసరమైతే తరలించేందుకు సిద్ధంగా ఉండాలని వారు ప్రజలకు తెలియజేశారు. అలాగే ఇప్పటికే మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళకూడదని ఆదేశాలు ఉండడంతో మత్స్యకారులు ఎవరు సముద్రంలో వేటకు వెళ్లలేదని అధికారులు తెలిపారు. ఎంపీడీవో నాగమణి దొ రువుల పాలెం పంచాయతీ పరిధిలోని తుఫాను రక్షిత కేంద్రాన్ని పరిశీలించి దానిని శుభ్రం కూడా చేయించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి కేశవ ప్రసాద్, వీఆర్వో తిరుపతి, ఫిషరీ అసిస్టెంట్ స్వాతి, వెల్ఫేర్, మహిళా సంరక్షకురాలు నారాయణరెడ్డి లలితా సరోజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హేమంత్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కృష్ణపట్నం గ్రామంలో ఆర్కాట్ పాలెం మత్స్యకారులను స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే తమకు తెలియజేయాలని స్థానిక కాపులకు తెలియజేశారు.

అధికారుల దృష్టికి ఆనెమడుగు గిరిజన కాలనీ వాసుల సమస్యలు

విశాలాంధ్ర-కావలి రూరల్:కావలి మండలంలోని ఆనెమడుగు పంచాయతీలోని గిరిజన కాలనీలో తుఫా ను ప్రభావం వలన భారీ వర్షాలు కురడంతో కాలనీలో నివాస గృహాలన్నీ నీటిలో మునగడంతో గిరిజనులు చాలా ఇబ్బందులు పడ్డారు. వారి సమస్యలను గుర్తించి ఆనెమడుగు పంచాయతీలోని కట్ట కిందపాలెం సీనియర్ నాయకులు తుళ్లూరు వెంకటేశ్వర్లు అధికారుల దృష్టికి తెచ్చారు.పంచాయతీలోని యువ నాయకులు, సీనియర్ నాయకులు అందరూ కలిసి గిరిజన కాలనీని సందర్శించి వారిని పరామర్శించారు . విపత్తు వల్ల వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు చేశారు. తక్షణమే వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన కాలనీలో విపత్తు ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న గిరిజనులకు అన్ని విధాల అండగా నిలబడ్డారు. అంతేకాకుండా పంచాయతీలోని నాయకుల సమన్వయంతో చర్యలు చేపట్టడం విశేషం.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం విశ్వనాథ రావుపేట పంచాయతీ ఇబ్రహీం పేటలోగల,మాజీ రాష్ట్రపతి ఏపీజేఅబ్దుల్ కలాంవిగ్రహానికి మంగళవారం ఆయన 93వ జయంతి సందర్భంగా ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత, మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు, భారతరత్నఅవార్డు గ్రహీత, స్వర్గీయడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంఅని,భారతదేశానికి ఆయనఅందించిన సాంకేతికసేవలువెల కట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంటరైల్వే అభివృద్ధికమిటీ అధ్యక్షులు నూరుద్దీన్, దామా నాగరాజు, సుబ్బరాయుడు, ప్రసాదు,ఏకోబు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

విశాలాంధ్ర -కావలి : భారత రత్న డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం 93వ జయంతి పి ఎస్ ర్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ నందు ప్రముఖ వైద్య నిపుణులు, మాజీమున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు,గౌరవ అధ్యక్షులు షేక్. బాష ఆధ్వర్యంలో పద్మ విభూషన్,డాక్టర్ ఏ పి జె.అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో...డాక్టర్ ప్రభాకర్ నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్. బాష, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వి.ప్రసాద్ రావు, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు, అజిత్ బాబు, ఆపద్బాంధవ సేవా ట్రస్,మధుసూదన్ రావు, సంయుక్తసేవా సంస్థ జి . సురేంద్ర, లోకసత్త మ్.మాలకొండారెడ్డి, టైం టు హెల్ప్ నందిపాటి రమేష్ మాజీ కౌన్సిలర్ కే. మస్తాన్, విజయ భారత్ ట్రస్ట్,వై.కిరణ్ కుమార్,ఏ .శివ పిర్ఒ, ఆనంద్ పాల్గొన్నారు.

వీర మహిళను ఆదుకున్న జనసేన సైనికులు

విశాలాంధ్ర -కావలి : రాష్ట్ర జనసేన టీట్కో చైర్మన్, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని బాలకృష్ణ రెడ్డి నగర్‌లో నివాసముం టున్న జనసేన వీర మహిళ కోసూరి జ్యోతి పూరిల్లు తుఫాను ప్రభావంతో వర్షాల కారణంగా ఈమె ఇంటిలోకి నీళ్లు వచ్చి తన పిల్లలు, ఈమె అమ్మ కూడా ఆ నీటిలోనే రాత్రంతా ఉండవలసి వచ్చింది.ఆ పూరీలు కూడా ఉరుస్తుండటంతో చాలా ఇబ్బందులు పడ్డారు. అందువలన జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య ఆ మహిళకు రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. 16వ వార్డు ఇంచార్జ్ షేక్ జిల్లాని, కావున ఎవరైనా జన సైనికులు, వీర మహిళలు ఆర్థిక సహాయం చేయదలచుకున్నవారు ఫోన్ నెంబర్ 8096363397కు ఫోన్ చేసి సహాయం చేయవలసినదిగా కోరారు.

వర్షాల్లో రాకపోకల్లో జాగ్రత్త - దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్

విశాలాంధ్ర - దగదర్తి : వర్షాల్లో రాకపోకలు సాగించేవారు, పొలం పనులకు వెళ్లేవారు, పశువుల కాపరులు జాగ్రత్తగా వ్యవహరించాలని దగదర్తి ఎస్సై జంపాని కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని రోడ్లపై, ప్రమాదకరంగా వరద ప్రవహించే ప్రదేశాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన దగదర్తి సమీపంలోని కొత్త కాలువ వాగు, చవటపుత్తెడు, శ్రీరాంపురం మార్గమధ్యంలో ఉన్న పైడేరు ఎస్కేప్ ఛానల్లను ప్రమాదకరంగా గుర్తించామని, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నీరు పోర్లి ప్రవహిస్తున్నట్లయితే వేరే మార్గాలలో వెళ్లాలన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనులపై వెళ్లే వారు వాగులు, వంకలు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద ప్రభావం ప్రమాదకరంగా ఉన్నట్లయితే వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని కోరారు. గ్రామాల సమీపంలో ఉన్న చెరువుల కట్టలు బలహీనంగా ఉండి తెగే అవకాశం ఉన్నట్లయితే తమకు సమాచారం అందిస్తే తగు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా పశువుల కాపరులు కూడా వాగులు, వంకల సమీపాలలో కాకుండా వరద ప్రవాహం ఉన్నచోట్లకు దూరంగా ఉండాలని కోరారు. ప్రస్తుత భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలలెత్తినట్లయితే తమకు సమాచారం అందిస్తే సహాయం చేసేందుకు 24 గంటలు సిద్ధంగా ఉన్నామన్నారు.

సిసిరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కాకర్ల శంకుస్థాపన

విశాలాంధ్ర -జలదంకి: జలదంకి మండలంలోని జమ్మలపాలెం, చిన్నక్రాక, తొమ్మిదో మైలు, జలదంకి లలో సిసి రోడ్ల నిర్మాణానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు.ఏపీ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో మొట్ట మొదటిగా జలదంకి మండలంలో ఎంఎల్ఏ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జి వెంకట రమణయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీ డి గాయత్రీ దేవి, ఏపీవో శ్యామల, పి ఆర్ ఏ ఈ దేవి, మండల టిడిపి అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్రారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, గొర్రె పాటి ఎలమందా రెడ్డి, టిడిపి నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, మందపల్లి మాల్యాద్రి, గంటా అశోక్, మునగాల తిరుమలరెడ్డి, దగ్గు మాటి మాల్యాద్రి రెడ్డి, చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి, ఏగూరి రఘు,బిజెపి నాయకులు రాకేష్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన అక్కంపేట టిడిపి నాయకులు

విశాలాంధ్ర - మనుబోలు : మండలంలోని అక్కంపేట గ్రామ టిడిపి నాయకులు మంగళవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలజాక్షిని కలుసుకొని మాట్లాడారు. అక్కంపేట గ్రామంలో పలు సమస్యలు అభివృద్ధి సంక్షేమ పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, ఏలూరు కోదండరామిరెడ్డి, అమీర్ భాషా ఉన్నారు.

నేటి నుంచి నట్టేల నివారణ కార్యక్రమం..డాక్టర్ వెంకటేశ్వర నాయక్

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం సర్వాయి పాలెం పశు వైద్యశాల పరిధిలో ఉన్న పది పంచాయతీల్లో ఉన్న పశువులకు, గేదెలకు, గొర్రెలకు సంక్రమించే కడుపులో జలగలు నివారణకు టీకాలు వేయించాలి . నట్టల నివారణ కార్యక్రమాన్ని ఈనెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతుందని పశువుల యజమానులు తమకు చెందిన పశువులకు గొర్రెలకు మేకలకు టీకాలు వేయించుకొని జంతువులను సంరక్షించుకోవాలని సర్వాయిపాలెం పశువైద్యశాల వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. 16వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు ఈ నట్టేల నివారణ కార్యక్రమం ద్వారా ప్రతి పంచాయతీలో తిరిగి పశువులకు టీకాలు వేస్తామన్నారు.

కందుకూరు అభివృద్ధి కమిటీ బాధ్యతలు ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఆదిత్య హోటల్లో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సమావేశం మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ దివ్య శివరాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ రామాయపట్నంలో ఉద్యోగ అవకాశాలు, నిమ్జు లోఉద్యోగ అవకాశాలు ,రాళ్లపాడు ప్రాజెక్టు నుండి త్రాగునీరు సాగునీరు, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, మందులు, గ్రామాలలో రోడ్లు నిర్మాణం, కందుకూరులో ట్రాఫిక్ సమస్య, రైతులకు సహకారం బ్యాంకుల నుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు లోన్లు, విద్యార్థులకు, నిరుద్యోగ, యువతకు అందవలసిన సౌకర్యాల గురించి చర్చించారు. ఈ విషయాలన్నీ మాజీ మంత్రి మహేందర్ రెడ్డి కి, ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, ఎమ్మెల్సీలు మాధవరావు, శ్రీకాంత్ కి తెలిపి వారి వారి సహాయ సహకా రంతో ముందుకు సాగాలని ప్రతిపాదించారు.అధ్యక్షుడిగా డాక్టర్ దివి శివరాం, ఉపాధ్య క్షులుగా షేక్ రఫీ,పాలేటి కోటేశ్వరరావు, కార్యదర్శిగా నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బొక్క వెంకటేశ్వర్లు, బి సురేష్ బాబు, కోశాధికారిగా కాకుమాని మాధవరావు, కమిటీ సభ్యులుగా జాన రాజేంద్ర బాబు, పులిచెర్ల వెంకటసుబ్బారెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులుగా రావులకొల్లు వెంకటేశ్వర్లు, ముప్పవరపు కిషోర్, శాశ్వత ఆహ్వానితులుగా పోకూరి మాలకొండయ్య, చింతర బోయిన నరేష్ ,షేక్ హుస్సేన్, రేణుమల అయ్యన్న, పొడపాటి శ్రీనివాసరావు, చేతిరాళ్ల గోపాల్‌ను ఎన్నుకున్నారు.

విచ్చలవిడిగా పురుగు మందులు వాడొద్దు

వ్యవసాయం అధికారి. హేమంత్ భరత్ కుమార్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలో మంగళవారం శాఖవారం గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలి అని సూచించారు, విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడటం వలన వ్యవసాయంలో సాగు ఖర్చు పెరుగుతుందని తెలియజేశారు అలాగే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మినుములో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వాతావరణ శాఖ వారి సమాచారంతో రాబోవు 3 రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం వుందని తెలిపారు. రైతులు అక్టోబర్ మొదటి వారంలో మినుము పంటను విత్తుకొని ప్రస్తుతం 13 నుండి 15 రోజుల దశలో కలదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అధికంగా కలుపు వచ్చే అవకాశం వుంది. వర్షాలు నిలిచిన తర్వాత లేదా పంట 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేయాలి. గోర్రుతో అంతరకృషి సధ్యపడనప్పుడు కలుపు మందులు పిచికారి చేసుకోవాలి. మినుములో ఊద, చిప్పెర, గరిక లాంటి గడ్డి జాతి మొక్కల నిర్మూలనకు ఫెనాక్సాప్రాప్ ఇథైల్ 9% ద్రావకం ఎకరాకు 250 మి.లీ. లేదా క్విజలోపాప్ ఇథైల్ 5% ద్రావకం ఎకరాకు 400 మి.లీ చొప్పున ఏదో ఒక దానిని 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 20-25 రోజులప్పుడు పిచికారి చేసి సమర్థవంతంగా కలుపును నివారించుకోవచ్చు. . అనంతరం రైతులతో కలిసి మినుము పంట పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన వ్యవసాయ సహాయకులు వై. ప్రభు, సురేష్. పసుపవర్థక శాఖ నుండి వెంకట్రావు. గ్రామ రైతులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి అలంకారంలో పోలేరమ్మ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండ రాంపురం దేవాంగులు వీధిలో వెలిసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మంగళవారం కన్యకా పరమేశ్వరి అలంకారంలో అమ్మవారు భక్తులందరికీ దర్శనమిచ్చింది. అమ్మవారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం కుంకుమార్చనలు నిర్వహించబడ్డాయి. వందలాది మహిళలు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఉభయ దాతలుగా పొట్టి మధు, సునీత ,పొట్టి నాగేంద్ర ,అనురాధ వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా టెంపుల్ సిటీ లేఔట్ ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు గొలగమూడి వెంకయ్య స్వామి గుడి సమీపంలోని అనికేపల్లిలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో టెంపుల్ సిటీ లే అవుట్‌ను భువనేష్ లైఫ్ స్పేసెస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాకి బాబురావు, ప్రారంభించారు. బ్రోచర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్‌కు సమీప ప్రాంతమైన అనికేపల్లి లోని టెంపుల్ సిటీ లేఔట్‌లో అనేక మౌలిక వసతులతో ఈ లేఔట్ ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. దసరా దీపావళి సందర్భంగా ఫ్లాట్ కొన్నవారికి ఒక సవర బంగారం కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఫ్లాట్లు కొనుగోలు చేసే వారికి బ్యాంకు లోన్ సౌకర్యం కూడా అందిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఈఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు రైన్ ప్రూఫ్ జాకెట్లు పంపిణి చేసిన సర్పంచ్

విశాలాంధ్ర -రాపూరు : పంచాయతీలో పనిచేసే కార్మికులకు పారిశుద్ధ్య పనుల్లో వర్షంలో తడవకుండా సర్పంచ్ భూపతి జయమ్మ, కార్యదర్శి చెంచయ్య, సచివాలయ సిబ్బందితో రైన్ ప్రూఫ్ జాకెట్లు మంగళవారం పంపిణి చేశారు.

చెరువు కట్టలు పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి పెద్ద చెరువు కట్టలను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. జలదంకి చెరువులో మట్టి ఎత్తిన క్రమంలో చెరువు కట్టలు పటి ష్టతపై రైతులలో ఆందోళన నెలకొంది. ఒక్కసారిగా కురుస్తున్న వర్షాలకు జలదంకి చెరువులోకి కొంచెం కొంచెం నీరు చేరుతుంది. వచ్చిన నీరు తూముల ద్వారా వృధాగా పోతుండడంతో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడి, మండల తాసిల్దార్ ప్రమీల, ఇరిగేషన్ ఏఈలు రామారావు మాల్యాద్రిలతో కలిసి చెరువు కట్టలు పరిశీలించారు. గౌరవరం మేజర్ పై ఉన్న గిరిజన కుటుం బాలతో మాట్లాడారు. వర్షాలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే, ఆదు కుంటామని వారికి హామీ ఇచ్చారు. తుఫాన్ నేపథ్యంలో ఇళ్లలోనే ఉండాలంటూ గిరిజనులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీజ, టిడిపి నేతలు మారు బోయిన నారాయణ, రెవెన్యూ,ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

చేతులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరచాలి-డాక్టర్ విద్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చేతులు అపరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాపించే వివిధ రకాల వ్యాధులను తక్షణచర్యలతో నివారించుకునేందుకు ముందస్తుచర్యగా చేతులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరచుకోవడమే సరైన మార్గమని డాక్టర్ వి.విద్య అన్నారు.కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం, శేషయ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో ప్రపంచ చేతులపరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.వూటుకూరు విద్య మాట్లాడుతూ చేతులను శాస్త్రీయపద్ధతిలోశుభ్రపరచుకోవాలన్నారు,చేతులనుపరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది మనదేశంలోతరతరాల నుండి వస్తుందన్నారు.చేతుల పరిశుభ్రత వల్ల పక్కవారికి, మనకు,ఆరోగ్యానికిమంచిదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సీఈఓబి.శ్రీనివాసరావు, జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, షేక్ రసూల్, మహ బూబ్బాషా, వెంకటేశ్వర్లు, పిహెచ్ పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య,దేవరకొండ శ్రీనివాసులుపాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మన్నేటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని షామీర్ షా వీధిలో నివాసం ఉంటున్న షహజాద్ అలీ(షా)45 అకస్మాత్తుగా గుండె పోటుతో మంగళవారం మరణించారు. మన ఫౌండేషన్ సభ్యులు మన ఫౌండేషన్ అధినేత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డికి తెలియపరచగా స్పందించి ఆయన మృతుడి ఎత్తుబడి కార్యక్రమానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా షా కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా షేక్ కరీం మన ఫౌండేషన్ సభ్యులు హర్షద్ పాల్గొన్నారు

కండలేరు వాగు పరిశీలించిన సిఐ రాంబాబు

విశాలాంధ్ర-మనుబోలు: బంగాళాఖాతంలో అల్పపీడనం దృష్ట్యా మండల కేంద్రమైన మనుబోలు లో కండలేరు వాగును సిఐ రాంబాబు, ఎస్ఐ రాకేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సూచనలు సలహాలు చేశారు. వాగులు వంకలు వద్ద పోలీస్ బందోబస్తు పెట్టారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షం సూచన ఉండడంతో వాగులు వంకల వద్ద పోలీస్ లను గస్తీ ఏర్పాటు చేశారు. స్థానిక మీడియాతో మాట్లాడుతూ తీవ్ర వర్ష ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చెరువులు వాగులు, వంకలు వద్దకు ఎవరు వెళ్లవద్దని హెచ్చరించారు. మండలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.

కొలనుకుదురులో పర్యటించిన తాహసిల్దార్

విశాలాంధ్ర -మనుబోలు : కోలనుకుదురు గ్రామంలో తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య మంగళవారం పర్యటించారు. తుఫాన్ దృష్టి గ్రామంలో అని ప్రాంతాలు పరిశీలించి అప్రమత్తంగా ఉండాలన్నారు. రేషన్ బియ్యం నలుగురికి రాకపోవడంతో వారికి రేషన్ కార్డు వచ్చే వరకు తత్కాలికంగా రేషన్ అందించాలని ఆదేశించారు. ఎస్టీ కాలనీలో దారి లేకపోవడంతో వెంటనే సర్వేయర్‌ను పిలిచి దారి కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చెరువులు ప్రస్తుతానికి పదిలం : కెఆర్ సెక్షన్ ఏఈ ప్రసాద్, విజయ్‌కుమార్

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చెరువులు ప్రస్తుతానికి పదిలంగానే ఉన్నాయని కెఆర్ సెక్షన్ ఏఈ ప్రసాద్, ఏఈ విజయ్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని పలు చెరువులను వారు పరిశీలించారు. అనంతరం కెఆర్ సెక్షన్ ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ తన పరిధిలో దగదర్తి మండలంలోని వర్షాధారపు చెరువులు ఎనిమిది, వివిధ కాలువల ద్వారా నీటిపారుదల కలిగి ఉన్న చెరువులు 10, పంచాయతీరాజ్ చెరువులు 4 ఉన్నాయని తెలిపారు. ఇటీవల వర్షాలు లేకపోవడంతో చెరువులు పూర్తిగా ఎండిపోయి ఉన్నాయని, పశువుల కోసం పది రోజుల క్రితం వివిధ కాలువల ద్వారా లీకేజీ నీటిని వదిలామని, ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఏ చెరువు లేదన్నారు. చెరువు కట్టలు బలహీనంగా ఉండి, ప్రమాదకరంలో ఉన్న చెరువులు ప్రస్తుతానికి లేవని, కొద్దో గొప్పో బలహీనంగా ఉన్న చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి ఉన్నామన్నారు. ఏఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ తన పరిధిలో 17 చెరువులు ఉన్నాయని, ప్రమాదకర స్థాయిలో నీటిమట్టం ఉన్న చెరువులు ఏమీ లేవని, ఇప్పటివరకు కురిసిన వర్షాలకు చెరువులలో 20 శాతం నీరు మాత్రమే చేరిందన్నారు. తన పరిధిలో ఉన్న 17 చెరువులు కట్టలు బలంగా ఉండి, ప్రమాదకర పరిస్థితులలో మాత్రం లేవన్నారు. కాట్రాయపాడు పెద్ద చెరువు, ఐతం పాడుచెరువు, అనంతవరం చెరువు, మరో రెండు చెరువులు స్లూయిస్ లు దెబ్బతిని ఉన్నాయని, వచ్చిన వర్షపు నీరు వెళ్ళిపోకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టి ఉన్నామన్నారు. దెబ్బతిన్న స్లూయిస్ ల మరమ్మత్తుల కొరకై ప్రతిపాదంలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి ఉన్నామని, నిధులు మంజూరు అయితే మరమ్మతుల పనులను చేయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం : జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర-నెల్లూరు : అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 15 సంవత్సరములు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చన్నారు ఈ కార్యక్రమం ముఖ్యంగా స్వయం సహాయక బృందంలో ఉన్న చదువురాని మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఆయాలు, వంట చేసేవారు, హెల్పర్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వాచ్మెన్ గా పనిచేస్తూ చదువురాని వారి కోసం, అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే నిరక్షరాస్యులైన ఆయాల కోసం రూపొందించబడిరదని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే చదువురాని వారు మొట్టమొదట చదువు నేర్చుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఫంక్షనల్ లిటరసీ, ఫైనాన్స్ లిటరసీ డిజిటల్ లిటరసీ మీద ఎక్కువ కేంద్రీకృతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే, మ్యాచింగ్ బ్యాచింగ్ ఈ నెల 24వ తేదీకి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే చదువురాని ఆయాలను, వంట చేసే వారిని, రాత్రి వాచ్మెన్‌లను గుర్తించి వారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి, పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు పాల్గొన్నారు.

పాత ఊరు అక్కంబావిలో మరో గుర్తు తెలియని శవం ప్రత్యక్షం..

విశాలాంధ్ర -కావలి : కావలి పాతవూరులోని అక్కంబావిలో మంగళవారం మరో గుర్తు తెలియని మృతదేహం వెలుగు చూసింది. అక్కంబావి పాత ఊరులో కేరాఫ్ అడ్రస్ కోసం మంచి గుర్తింపు పొందింది. అదేవిధంగా ఆ బావి గోడ పొట్టిగా ఉండటంతో ప్రక్కనే ఉన్న చాయ్ దుకాణాల వద్దకు వచ్చేవారు ఆ గోడ పైన కూర్చొని మాటామంతి జరుపుకోవడం తెలిసిందే. అందులో భాగంగా కొంతమంది మద్యం సేవించిన వారు కూడా అచటకు చేరి ఆ పొట్టి గోడపై కూర్చొని తూలుతూ ఉండడంతో పలువురు హెచ్చరిస్తున్నా కూడా బేఖాతరు చేయడం సహజంగా మారిపోయింది. అలా ఇప్పటికే ఆ బావిలో పలు మృతదేహాలు బయటపడడం అందరికీ విదితమే. ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలు ఇప్పటికైనా అభివృద్ధికి మారుపేరుగా మచ్చలేని నాయకునిగా వెలుగొందుతున్న కావ్య కృష్ణారెడ్డి విషయాన్ని గుర్తించి, మెస్ ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరిస్తారని స్థానిక ప్రజలు ఆయనపై ఆశాభావం వ్యక్తపరిచారు.

ప్రతి గ్రామానికి రోడ్డు, ప్రతి ఇంటికి మంచినీరందించడమే లక్ష్యం :కాకర్ల సురేష్

విశాలాంధ్ర-వరికుంటపాడు : ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, మంచినీరు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ల ఆదేశాలతో గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహణ భాగంగా వరికుంటపాడు మండలంలోని కొండాయపాలెం, ధర్మవరం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రోడ్లకు శంకుస్థాపన, వాటర్ ప్లాంట్‌ను కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. ఇసుక,మద్యం సులభతరంగా, నాణ్యంగా, తక్కువ ధరలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్, వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వెంకటరత్నం, ప్రసాదు, లాబాన్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ ఖాళీ పోస్టులు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీ పోస్టులలో మంగళవారం కో ఆప్షన్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమం జిల్లా అధ్యక్షులుమన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన జరిగింది. ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డిఎన్నికల పరిశీలకులుగా రాష్ట్రఆర్గనైజింగ్ కార్యదర్శి కిలారు జగదీశ్వర రావుని నియమించారు.ఈ ఎన్నికలలో జిల్లా కార్యదర్శిగా జలవనరులశాఖ నుండి గాదిరాజురామకృష్ణ, జిల్లాకోశాధికారిగా ఆరోగ్య శాఖ నుండివీఎంవీ ప్రసాదరెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిల్లా పరిషత్ శాఖనుండి లక్కాకులపెంచలయ్య,జిల్లా ఉపాధ్యక్షులుగా ట్రెజరీ శాఖ నుండి పీకిరణ్ కుమార్,వైద్య ఆరోగ్య శాఖ నుండి పులిసతీష్ బాబు,సంయుక్తకార్యదర్శిగాజలవనరుల శాఖ నుండి ఏవీకృష్ణ కుమార్ లనుజిల్లాకార్యవర్గసభ్యులు,అన్నితాలూకాలఅధ్యక్షకార్యదర్శుల అందరినీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు ఎన్నికల పరిశీలకులు అధికారికంగా ప్రకటించారు.ఈకార్యక్రమంలోరాష్ట్రఉపాధ్యక్షులుబండారుపల్లివెంకటేశ్వర్లుజిల్లాసహాధ్యక్షులుఆంజనేయవర్మ,ఉపాధ్యక్షులు కరుణమ్మ,మధు, కృష్ణంరాజు,శ్రీధర్, జిల్లాసంయుక్త కార్యదర్శులు గిరి, విజయకుమార్, రాజేంద్ర ప్రసాద్, సువర్ణ జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్ చిన్నమ్మ, స్వర్ణలత, అన్ని తాలూకాల అధ్యక్షకార్యదర్శులు ఉద్యోగులు పాల్గొన్నారు.

పది రూపాయల నాణేలు చట్టపరంగా చెల్లుబాటు

విశాలాంధ్ర-నెల్లూరు :పది రూపాయల నాణేలు చట్టపరంగా చెల్లుబాటు అవుతాయని ఈ విషయంపై ప్రజలందరూ అవగాహనతో వ్యవహరించాలని సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎన్ మూర్తి తెలిపారు కెనరా బ్యాంక్ నెల్లూరు రీజియన్ ఆఫీస్‌లో మంగళవారం పది రూపాయల నాణేల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వీటి వినియోగం ఆర్బిఐ ఆదేశాల ప్రకారం పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని తెలియజేశారు. కెనరా బ్యాంక్ నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం వద్ద మొబైల్ కరెన్సీ వ్యాన్‌ను ప్రారంభించారు. 52 శాఖల ద్వారా తమ కస్టమర్లకు పంపిణీ చేశారు. వినియోగదారులందరూ రూ.10 నాణేలు వినియోగించాలని కోరారు.అలాగే నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏ నాగరాజు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోస్టర్లను అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం జివిన్ మూర్తి, అసిస్టెంట్ జీఎం ఏ నాగరాజు, డీఎం ఎస్ మనిశేఖర్, మేనేజర్ స్మృతి, కరెన్సీ చెస్ట్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు లోతట్టు ప్రాంత ప్రజలను తరలించిన ఎస్ ఐ అంకమ్మ

విశాలాంధ్ర - ఉలవపాడు : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతమైన మాన్నేటికోట పంచాయితీ తిరుపతి గుంట కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ ముంపు ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ నివాసం ఉంటున్న 50 కుటుంబాలను మన్నేటికోటలోని తుఫాను షెల్టర్ తరలించారు. అక్కడవారికి అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేసి ఇళ్లలో నుంచి నీరు బయటకు వెళ్లేంతవరకు అక్కడే ఉండవలసిందిగా వారికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా స్థానిక అధికారులకు సూచించారు. సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి ముంపు ప్రాంతాలు ప్రజలకు రక్షణగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న కలువాయి ప్రజలు

విశాలాంధ్ర-నెల్లూరు : కలువాయిలో జరుగుతున్న వరుస దొంగతనాలతో కలువాయి ప్రజలు బెంబేలు ఎత్తిపోతున్నారు. ఓ పథకం ప్రకారం తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఈ మాదిరి చోరీలు పలు ప్రాంతాల్లో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసుల సహకారం తీసుకోవాలని జిల్లా పోలీసు బాసు హెచ్చరికలు జారీ చేసిన కలువాయి బీట్ పోలీసులు కనీసం గస్తీ చేపట్టకపోవడంతో దొంగలు చలరేగి పోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామంలో ఎప్పుడు జనసంచారంతో చుట్టూ ఇల్లులు ఉన్న ప్రాంతాల్లోనే వారుస దొంగతనాలు జరుగుతుండడం కలువాయి పోలీసుల పనితీరుపై బాధితులు విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా పలు దొంగతనాలు చేతివాటం అనుమానితులను స్థానికంగా రాత్రులు తిరిగే గుర్కాలను కూడా విచారించకపోవడం పట్ల పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఎడ్ల వారి వీధిలో నివాసముంటున్న ఎడ్ల సురేష్ తన కుటుంబంతో కలిసి ఈనెల ఏడవ తేదీన నెల్లూరుకు వెళ్లి 11వ తేదీన తిరిగి రాగా అతని ఇల్లు చోరీకి గురైంది. మెయిన్ డోర్ తాళం పగలగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి బీరువాలోని మూడు లక్షల నగదు పదిహేనున్నర సవర్ల బంగారు వస్తువులను అపహరించుకుపోయినట్లు పోలీసులకిచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే తరహాలో స్థానిక చెన్నకేశవ స్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న కేతా శ్రీనివాసులురెడ్డి అనే వ్యక్తి తన సొంత పనుల నిమిత్తం బెంగళూరుకు వెళ్లి ఉండగా అతని ఇల్లు కూడా చోరి గురిఅయిన విషయం మంగళవారంవెలుగుచూసింది. సుమారు రెండు లక్షలు విలువైన నగదు బంగారు అపహారణకు గురైంది. కలువాయి చరిత్రలో ఎప్పుడు జరగని చూడని వస్తు దొంగతనాలతో ప్రజలు హడలు పోతున్నారుపోలీసులుఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించాలని కలువాయివాసులుకోరుకుంటున్నారు.

పొన్నూరుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మనుబోలు : బద్దెవోలు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంటు ఆర్గనైజేషన్ సెక్రటరీ పొన్నూరు రామకృష్ణయ్య జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు మంగళవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్‌లోకి ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్

విశాలాంధ్ర- నెల్లూరుటౌన్ : ఇసుజు మోటార్స్ ఇండియా ఎఐఎస్-125 టైప్ సి ఆంబులెన్స్ నిర్దేశనలతో పూర్తిగా-నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన ఆంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత, సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారుచేయబడింది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత, ఆరోగ్యసంరక్షణ అందించేవారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ భారతదేశము కొరకు రూపొందించారు. ఇది దేశంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' అంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తుంది.ప్రారంభము గురించి వ్యాఖ్యానిస్తూ, ఇసుజు మోటార్స్ ఇండియా, డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్,తోరు కిషిమోటో ఇలా అన్నారు, "14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో భారతీయ మార్కెట్ కొరకు తయారుచేయబడిన మా ప్రత్యేక ఉత్పత్తి, ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్‌ను ప్రవేశపెట్టుటకు మేమెంతో సంతోషిస్తున్నాం. ఇసుజు ఎప్పుడు నమ్మకము విశ్వసనీయతలకు పర్యాయపదంగా నిలిచింది. ఈ కొత్త ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ఎఐఎస్-125 టైప్ సి ఆంబులెన్స్ కింద నిర్దేశనలకు అనుగుణంగా అత్యధిక-నాణ్యత కలిగిన నిర్మాణము మరియు సాటిలేని ధృఢత్వము

అందిస్తూ ఈ విలువలను ముందుకు తీసుకెళ్తుంది. ఈ 'బేసిక్ లైఫ్ సపోర్ట్' ఆంబులెన్స్ వర్గంలో మా 'ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్' ఒక కొత్త బెంచ్ మార్క్ ను ఏర్పరుస్తుంది."పూర్తిగా-నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ 'బేసిక్ లైఫ్ సపోర్ట్' సర్వీసెస్ అందించుటకు అవసరమైన అన్ని ఆవశ్యకతలను నెరవేర్చు టకు తయారుచేయబడింది. పనిచేయుటకు సిద్ధంగా వస్తుంది.ఎఐఎస్-125 టైప్ సి నిర్దేశనలకు అనుగుణంగా ఉండే కొత్త ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ఆకర్షణీయమైన రూ. 25,99,990 ఎక్స్-షోరూమ్, చెన్నై ప్రారంభ ధరకు అందుబాటులో ఉంటుంది.మరింత సమగ్రమైన ఉత్పత్తి సమాచారం కొరకు వినియోగదారులు సమీప ఇసుజు డీలర్షిప్‌కు కాల్ చేయవచ్చు లేదా www.isuzu.in ను సందర్శించవచ్చు. మరింత సమాచారము కొరకు వినియోగదారుడు 1800 4199 188 (టోల్ ఫ్రీ) కు కాల్ చేయవచ్చునని తెలిపారు.